క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన



తులసీదళార్చనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొన దలిచే భక్తులు రూ.1,500, త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించాలని ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుజ్జాయిల కిడ్స్ కాన్వొకేషన్



పట్టాలతో చిన్నారులు

దాబాగార్డెన్స్ : నీలమ్మ వేపచెట్టు సమీపాన గల రవీంద్రభారతి పాఠశాలలో కిడ్స్ కాన్వొకేషన్ శనివారం ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శరమండ అనురాధ యూకేజీ పిల్లలకు ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేసి ఆశీర్వదించి ఒకటో తరగతికి ప్రమోట్ చేశారు. ప్రిన్సిపాల్ శారదారెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసిక ఉల్లాసానికి, వారి సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలని నిరసన



జీవీఎంసీ గాంధీ పార్కులో నిరసన చేపట్టిన సీపీఎం నాయకులు

సీతమ్మధార : అదానీ గంగవరం పోర్టులో పని చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు డిమాండ్ చేశారు. శనివారం జీవీఎంసీ గాంధీ పార్కులో నిరసన కార్యక్రమం చేపట్టారు. అదానీ గంగవరం పోర్టు కార్మికులకు కనీస వేతనం రూ. 36 వేలు అమలుతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, పి.వెంకటరెడ్డి, చలపతి, అప్పలరాజు పాల్గొన్నారు.

ఏవీఎన్ కళాశాలకు పూర్వ విద్యార్థి ఆపన్నహస్తం



సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న భానోజీరావు, సింహాద్రినాయుడు

దాబాగార్డెన్స్ : ఏవీఎన్ కళాశాలలోని తరగతి గదుల ఆధునికీకరణకు పూర్వ విద్యార్థి సీవీ సుబ్బారావు ముందుకొచ్చారు. ఆయన 1976లో ఇక్కడ విద్యనభ్యసించారు. ప్రస్తుతం చెన్నైలో సన్మార్ షిప్పింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కళాశాలలోని మూడు తరగతి గదులను ఆధునికీకరించడంతో పాటు విద్యార్థినుల కోసం ఆధునిక విశ్రాంతి గది నిర్మాణానికి కూడా అంగీకారం తెలిపారు. ఆయనకు కళాశాల కరస్పాండెంట్, వైస్ చైర్మన్ ఏవీ అదీప్ భానోజీరావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు అజ్జరపు శ్రీనివాసరావు, కార్యదర్శి ఎన్‌వీఎన్ రామసాయి, కోశాధికారి భారతి, సభ్యులు నారాయణస్వామి, డాక్టర్ గోపీచంద్, నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.



నా ఓటు నీకే అంటున్న వృద్ధురాలు



వాసుపల్లికి హారతులు పడుతున్న మహిళలు

ప్రజల మాట.. జగన్ బాట

- నియోజకవర్గమంతా ఇదే అభిప్రాయం
- ప్రచారంలో స్పష్టమవుతుందన్న ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి
- 31వ వార్డులో వెల్లువెత్తిన ప్రజాభిమానం



అమ్మ ఆశీస్సులు అందుకుంటున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్ : దక్షిణ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారనడానికి ప్రచారంలో చూపిస్తున్న అభిమానమే నిదర్శనమని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు 31వ వార్డు పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కనకలవీధి, బొడ్డునాయుడుతోట, చాకలిపేట, విశ్వనాథ్‌రోడ్డు, శివాలయం రోడ్డు, సింగ్ హోటల్ జంక్షన్ డౌన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లికి మహిళలు హారతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. వాసుపల్లి మాట్లాడుతూ వార్ వన్ సైడ్ మాత్రమేనని, ప్రచారంలో కూడా ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నట్లు తెలిపారు. కనకలవీధిలో 220 గడపలు గల స్కీం ఇళ్ల ఆధునికీకరణకు జీవీఎంసీతో పోరాడి రూ.2 కోట్ల నిధులు విడుదల చేయించిన ఘనత మీ వాసుపల్లిదేనన్నారు. తెగింపు, ధైర్యం గల జననేత జగనన్నను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు పథకాలు అందివ్వడమే కాక, సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. దానికి నిదర్శనమే నేటి ఈ ఆదరణ అన్నారు. ఎక్కడికి వెళ్లినా వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఓటు వేస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బొల్ల వరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లికి దక్కుతున్న ఆదరణ చూస్తుంటే విజయోత్సవంలా ఉందన్నారు. ఈ అభిమానం మంత్రిని చేసే వరకు వదిలేలా లేరని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ 31వ వార్డులోనే కాదు యావత్ దక్షిణ నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన వైఎస్సార్‌సీపీ ప్రచారాలు అంబరాన్ని అంటాయన్నారు. విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకుంటామని ఓటర్లు కంకణం కట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు బాబూరావు, పి. రాజు, కాంగ్రేగుల నాయుడు, ధనలక్ష్మి, మహేష్, సుందర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రవాహంలా వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం

ఉరుకూటి.. ఈ దందా ఏమిటి?

- 29వ వార్డు కార్పొరేటర్ నారాయణ డబుల్ గేమ్
- అత్యల్ప ఓట్లతో గెలిచి ప్రజాదరణ ఉన్న నేతలా చలామణి
- రాజకీయ భిక్ష పెట్టి, జీవితం కల్పించిన వారికి నమ్మకద్రోహం
- డబ్బు, తాయిలాల కోసం తాపత్రయం



టీడీపీ కండువా కప్పుకున్న నారాయణ

దాబాగార్డెన్స్ : **రాజకీయ భిక్ష** పెట్టిన కుటుంబాన్ని **పక్కన పెట్టాడు. కార్పొరేటర్**ను చేసిన పార్టీకే **వెన్నుపోటు పొడవాలని ప్రయ**త్నించాడు. డబ్బుకు **అమ్ముడుపోతూ.. తాయిలాల**కు ఆశపడి.. రోజుకో **పార్టీ.. నాయకుల వంచన** చేరుతూ ఊసరవెల్లి **అవతారమెత్తాడు. ఎటువంటి** ప్రజాదరణ లేకపోయినా.. **పెద్ద నాయకుడిగా క**లరింగ్ ఇస్తున్నాడు. **అతనే 29వ వార్డు వైఎస్సార్‌సీపీ** బహిష్కృత కార్పొ**రేటర్ ఉరుకూటి నారాయణరా**వు. అతను ద్రోణం**రాజు శ్రీనివాసరావు అనుచరు**ల్లో ఒకడు. అతని **వెనుక చోటా నాయకుడిగా** తిరిగేవాడు. ద్రోణం**రాజు 2019 ఎన్నికలకు ము**ందు కాంగ్రెస్ పార్టీ **నుంచి వైఎస్సార్‌సీపీలో చేరా**రు. అతనితో పాటు **ఉరుకూటి కూడా పార్టీలోకి** వచ్చాడు. జీవీఎంసీ **పాలకవర్గానికి 2021లో ఎన్ని**కలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఉరుకూటికి టికెట్ ఇవ్వాలని ద్రోణంరాజు ప్రతిపాదించారు. అతడికి ఎటువంటి ప్రజాదరణ లేనప్పటికీ.. ద్రోణంరాజు ప్రతిపాదనకు వైఎస్సార్‌సీపీ అధినాయకత్వం అంగీకారం తెలిపింది. 29వ వార్డు నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. ఇందుకు అవసరమైన వనరులన్నీ పార్టీయే సమకూర్చింది. అయినప్పటికీ కేవలం 200 పైచిలుకు ఓట్ల మెజార్టీతో మాత్రమే కార్పొరేటర్‌గా గెలిచాడు. అంతే కాకుండా పార్టీ అతడికి జీవీఎంసీలో స్థాయీ సంఘం సభ్యుడిగా కూడా అవకాశం కల్పించింది.

కొన్నాళ్లకే అసలు నైజం బట్టబయలు..

కార్పొరేటర్‌గా గెలిచిన కొన్నాళ్లకే ఉరుకూటి అసలు నైజం బట్టబయలైంది. ప్రారంభంలో విశాఖ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు సన్నిహితంగా ఉన్నాడు. కొద్ది నెలల తర్వాత అప్పటి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ గూటికి చేరాడు. సీతంరాజు దక్షిణ వైఎస్సార్‌సీపీ టికెట్ ఆశించాడు. ఈ క్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా ఒక వర్గాన్ని తయారు చేశాడు. కొంత మంది కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇతర నాయకులకు భారీగా తాయిలాల ఎర వేశాడు. అయితే వైఎస్సార్‌సీపీ అధినాయకత్వం సీతంరాజు సుధాకర్‌ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే సరైన వ్యూహ రచన చేయకపోవడం, ఉరుకూటి నారాయణ లాంటి మరికొంత మంది ప్రజాదరణ లేని వారిని వెంట బెట్టుకొని రాజకీయాలు చేయడంతో ఆ ఎన్నికల్లో సీతంరాజు ఘోర పరాభవాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఎమ్మెల్సీగా ఓడిపోయిన తర్వాత కూడా సీతంరాజు సుధాకర్ ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించగా పార్టీ మాత్రం వాసుపల్లి గణేష్‌కుమార్ వైపే మొగ్గు చూపించింది. దీంతో సీతంరాజు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పూనుకున్నాడు. ఇతడికి ఉరుకూటి నారాయణరావు, మరికొంత మంది జత కలిశారు. రాజకీయ భిక్ష పెట్టిన ద్రోణంరాజు కుటుంబాన్ని పక్కన పెట్టేశాడు. రాజకీయ జీవితం ఇచ్చి కార్పొరేటర్‌గా గెలిపించిన పార్టీకి నమ్మక ద్రోహం చేయడానికి ప్రయత్నించాడు. దీంతో పార్టీ అధిష్టానం ఉరుకూటి నారాయణరావును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

ఊసరవెల్లిలా..

ఉరుకూటి ముందు ద్రోణంరాజు, ఆ తర్వాత వైఎస్సార్‌సీపీలో, కార్పొరేటర్‌గా గెలిచిన తర్వాత కొన్నాళ్లు ఎమ్మెల్యే వాసుపల్లి వద్ద.. తాజాగా సీతంరాజు గూటికి చేరాడు. బయట వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్‌గా చెలామణి అవుతూ.. సీతంరాజుతో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నాడు. రెండు రోజుల క్రితమే సీతంరాజు తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఆయనతో పాటు ఉరుకూటి కూడా చంద్రబాబును కలిసి పచ్చ కండువా కప్పుకున్నాడు. అయితే పట్టుమని పది నిమిషాలు కూడా కండువా ఉంచుకోలేదు. బయటికి రాగానే కండువా లేకుండానే కనిపించడం గమనార్హం. కేవలం డబ్బు, తాయిలాల కోసమే ఉరుకూటి తాపత్రయపడుతున్నాడంటూ ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఓటమి చెందితే.. ఉరుకూటి ఎవరి పంచన చేరుతాడో అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు.

వాసుపల్లికి పలువురి మద్దతు



వాసుపల్లికి ఆశీర్వచనాలు అందజేస్తున్న ఆర్చ్ బిషప్ జయరావు తదితరులు



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న 39వ వార్డు వలంటీర్లు

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు ఏపీ స్టేట్ అక్కినేని నాగార్జున, నాగచైతన్య, అఖిల్ ఫ్యాన్స్ సేవా సమితి మద్దతు తెలిపింది. శనివారం వాసుపల్లి కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు.. వైఎస్సార్‌సీపీ గెలుపు పోస్టర్‌ను వాసుపల్లి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. మహేష్‌బాబు అభిమాని బీసీహెచ్ అప్పారావు నేతృత్వంలో అక్కినేని ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు బి. రాము యాదవ్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, ముఖ్య సలహాదారు పొన్నాడ మోహన్‌రావు, పీవీ రమణారెడ్డి, నవీన్ ప్రసాద్, డీవీ సంతోష్, కె. వెంకట్రావు పాల్గొన్నారు. విశాఖ అగ్రపీఠం పాలనాధికారి ఆర్చ్ బిషప్ పొలిమేర జయరావును వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం సెయింట్ ఆంథోనీ చర్చిలో కలిసి మద్దతు కోరారు. 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీధర్ ఆధ్వర్యంలో వాసుపల్లి క్రిస్టియన్ల మద్దతు కోరారు. ఫాదర్ కోన జయరాజ్, జ్ఞానాపురం విచారణ గురువు ఫాదర్ జాన్ ప్రకాష్, పీపీసీ ప్రెసిడెంట్ మూసూరు రాజేష్, లియోజీ, సునీల్ రాజు, మధు, కిరణ్, చిన్నప్ప, విక్రాంత్, రాజా పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వాసుపల్లి

వాసుపల్లికి మద్దతుగా వలంటీర్ల రాజీనామా..

వాసుపల్లి గణేష్‌కుమార్‌కు మద్దతుగా 39వ వార్డు పరిధి వలంటీర్లు జోన్–4 జోనల్ కమిషనర్‌కు రాజీనామా పత్రాలు అందజేశారు. పోలవరపు వరలక్ష్మి, కాకర పవన్‌కుమార్, సిమ్మా వినయ్‌కుమార్, అయిషా బేగం, అబ్దుల్ సలీం, కొల్లి కృష్ణసాయి మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం నేతృత్వంలో వాసుపల్లికి మద్దతు తెలిపారు.

అయితా మృతికి వాసుపల్లి సంతాపం



వేణుగోపాల్ పార్థివదేహం వద్ద వాసుపల్లి

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ 34వ వార్డు సీనియర్ నాయకురాలు అయితా మాణిక్యం కుమారుడు అయితా వేణుగోపాల్ మృతికి వాసుపల్లి గణేష్‌కుమార్ నివాళులు అర్పించారు. కొబ్బరితోట వద్ద ఉంచిన పార్థివ దేహాన్ని ఆయన శనివారం సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, లండా రమణ తదితరులు పాల్గొన్నారు.

కొణతాల శ్రీనివాస్‌కు వాసుపల్లి పరామర్శ

దాబాగార్డెన్స్ : బీసీ సంఘం నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది కొణతాల శ్రీనివాస్‌ను వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి శనివారం మృతి చెందారు. అంత్యక్రియల్లో వాసుపల్లి హాజరై పార్థివ దేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



కోడూరు అప్పలరత్నం ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారితో వాసుపల్లి



30వ వార్డు యువ ఓటర్లతో వాసుపల్లి

అల్లిపురం : నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో 39వ వార్డు థామ్సన్ వీధి, కోటవీధి, కదిరి దానప్ప వీధి, విశాఖ మదీనా దర్గా ప్రాంతాలకు చెందిన సుమారు 150 మంది మహిళలు, యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీర్రాజు, కనకారావు, కసింకోట అశోక్, ఆర్.అప్పారావు, వీరిబాబు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం ఆధ్వర్యంలో వంగల వినోద్ సారధ్యంలో కోడిపందాల వీధికి చెందిన 70 మంది యువకులు, మహిళలు పార్టీలో చేరారు. ఈశ్వరరావు, బి.నిఖిలేష్, సింహాద్రి సంతోష్‌కుమార్, కాటం కుమార్, మౌలా అప్పారావు, బూడిగల సత్యవతి, సూర్యకళ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. అలాగే 30వ వార్డు నాయకుడు రవితేజ ఆధ్వర్యంలో 30 మంది యువ ఓటర్లు పార్టీలో చేరారు. భార్గవి, మానస, భాను ప్రసాద్, అఖిల్, సునీత, పద్మ, అరుణ పార్టీలో చేరారు. 39వ వార్డు సీనియర్ సిటిజన్లు వాసుపల్లి గణేష్‌కుమార్‌కు మద్దతు తెలిపారు. మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో వాసుపల్లి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సీహెచ్ వీరుబాబు, పి.అప్పన్న, వై.వెంకట్రావు, ఆర్.అప్పారావు, సీహెచ్ రాజు, వి.కొండ, పి.ప్రకాష్, కె. రాము తదితరులు మద్దతు తెలిపారు. మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో 39వ వార్డుకు చెందిన 50 మంది స్థానిక మహిళలు, యువకులు పార్టీలో చేరారు. చందరపు దేవుడమ్మ, గంగిరోడు, టీకొట్టు సోములు, దూడ సోములు, దూడ శేఖర్, హరి పార్టీలో చేరారు.



ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారితో వాసుపల్లి గణేష్‌కుమార్



పార్టీలో చేరిన స్థానికులతో వాసుపల్లి, కొల్లి సింహాచలం

వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం



30వ వార్డులో ప్రచారం చేస్తున్న కోడూరు అప్పలరత్నం



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం



బంగారమ్మమెట్టలో ప్రచారం చేస్తున్న బోర విజయలక్ష్మి తదితరులు

మహారాణిపేట : జీవీఎంసీ 30వ వార్డు కార్పొరేటర్ కొడూరు అప్పలరత్నం శనివారం కొత్తసాలిపేట, రజక వీధి తదితర ప్రాంతాల్లో ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, దశమంతుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో..

అల్లిపురం : నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి, బల్లిగిరి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆడారి వెంకట మహేష్ ఆధ్వర్యంలో బంగారమ్మ మెట్ట, వివేకానందకాలనీ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. రొండలి శ్రీనివాసరావు, మంగం పార్వతి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రామారావు, ఎం.రమేష్ ఆధ్వర్యంలో మిరపకాయలవీధి, సింహాలదేవిడి, నారాయణవీధి, సాయిబాబావీధి తదితర ప్రాంతాలలో ప్రచారం చేశారు.

39వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం నల్లావారి వీధి, రుద్రవారి వీధి, కుర్పామార్కెట్, రాణిబొమ్మ, వాడవీధి, గానుగలవీధి ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

35వ వార్డులో..

జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి శనివారం వెలంపేట, కల్లు పాకలు, బొడారా రోడ్డు, మేదర వీధి, మంచాల వీధి, పూర్ణామార్కెట్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

33వ వార్డులో..

అల్లిపురం : క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో 33వ వార్డులోని కుమ్మరవీధి, అమ్మవారివీధి, బంగారుమెట్ట ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వార్డు సీనియర్ నాయకులు బొడ్డేటి ప్రసాద్, పాల శ్రీహరిరెడ్డి, ఎల్లంకి చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను పాల్గొన్నారు.

ప్రచారంలో దూకుడు..

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డులో కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ శనివారం బాపూజీ కొండపై ప్రచారం చేశారు. వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

28వ వార్డులో..

జీవీఎంసీ 28వ వార్డు పందిమెట్ట, నౌరోజీరోడ్డు తదితర ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు ప్రచారం చేశారు. పల్లా దుర్గారావు, రాపాక శ్రీనివాస్, నీలాపు లక్ష్మి, కనకల ఈశ్వర్ పాల్గొన్నారు.



మిరపకాయలవీధిలో పచ్చిరిపల్లి రాము తదితరుల ప్రచారం



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న అలపన కనకరెడ్డి



36వ వార్డులో ప్రచారం చేస్తున్న మేరీజోన్స్, రాజు



28వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు



కుమ్మరవీధిలో ప్రచారం చేస్తున్న కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్ తదితరులు

డాక్టర్ అవినాష్‌కు ఉగాది నంది పురస్కారం

దాబాగార్డెన్స్ : నగరానికి చెందిన డాక్టర్ అట్టాడ అవినాష్‌కు క్రోధి నామ సంవత్సర ఉగాది నంది పురస్కారాన్ని రాజమండ్రిలో ధర్మంచర కమ్యూనిటీ హాల్లో శనివారం అందజేశారు. అవినాష్ జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మన్‌గా, ఆపరేషన్ అండ్ అబ్జర్వర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భరోసా లవ్ ఫర్ హ్యూమానిటీ పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక లిటిల్ హగ్స్ అనాథ బాలల శరణాలయం నడుపుతున్నారు. భాషా సాహిత్య, సామాజిక, విద్య, వైద్య, క్రీడారంగాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి ఫిలాంత్రఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా, అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక, తెలుగు భాషాభివృద్ధి సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ పురస్కారం అందజేశారు.

ప్రథమ చికిత్స, శిక్షణపై సదస్సు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 'ప్రథమ చికిత్స–శిక్షణ'పై అధ్యాపకులు, విద్యార్థులకు శనివారం సదస్సు నిర్వహించారు. సెయింట్ జాన్స్ అంబులెన్స్ ఫస్ట్ ఎయిడ్ లెక్చరర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మహ్మద్ రహ్మతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, డాక్టర్ పి.కె. జయలక్ష్మి, డాక్టర్ హరిణి, వైస్ ప్రిన్సిపాల్ హేమ, డాక్టర్ అనుపమ, డాక్టర్ రాగసుధ, సోనీ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన అధ్యాపకులు, విద్యార్థులతో అతిథి రహ్మతుల్లా

వైభవ వేంకటేశ్వరుడికి విశేష పూజలు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకుడు శేషాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 7.30 గంటలకు బాలభోగం, 9.30 గంటలకు భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్ఠి, 10 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామార్చన, 11.30 గంటలకు రాజభోగ నివేదన జరిగాయి.